పల్లకీలో ఊరేగిన శ్రీకృష్ణుడు



మడకశిరలో కృష్ణుడి ప్రతిమను ఊరేగిస్తున్న భక్తులు



అమరాపురం: తమ్మడేపల్లిలో కలశాలు మోసుకెళ్తున్న మహిళలు



అమరాపురంలో కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు



ముద్దిరెడ్డిపల్లిలో శ్రీకృష్ణుడి ప్రతిమను ఊరేగిస్తున్న భక్తులు

మడకశిర: పట్టణంలో శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో వేడుకలు చేపట్టారు. పట్టణంలోని గాంధీబజార్ గణేష్ మండపంలో కృష్ణుడి ప్రతిమను మూడు రోజుల పాటు ఉంచి, ప్రత్యేక పల్లకిలో ప్రతిమను ఉంచి ఊరేగించారు. మాజీ మంత్రి నర్సేగౌడ్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎస్ఐ లోకేశ్, త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి అధ్యక్షుడు, సభ్యులు ఆదెప్పశెట్టి, మోహన్.శివకుమార్, ప్రభాకర్, రమేష్‌బాబు, మహమ్మద్ అలీ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని షిరిడీ సాయిబాబా ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు.

కృష్ణ, సత్యభామ కళ్యాణోత్సవం

అమరాపురం: మండలంలోని తమ్మడేపల్లి, అమరాపురం, వలస, హేమావతి తదితర గ్రామాల్లో శ్రీ కృష్ణ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తమ్మడేపల్లిలో భక్తులు కలశాలు మోశారు. అమరాపురం, దక్షిణ గొల్లహట్టిలో గోపాలకృష్ణ ఆలయంలో కృష్ణ సత్యభామల కల్యాణోత్సవం చేపట్టారు. అనంతరం అన్నదానం చేశారు.

హిందూపురం: శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని ముద్దిరెడ్డిపల్లిలో ప్రబోధ సేవాసమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడి విగ్రహాన్ని పల్లకీలో ఊరేగించారు. కృష్ణుడు, రాధా గోపికల వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. చిన్నమార్కెట్‌లోని వేణుగోపాలస్వామి ఆలయ ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం మూలవిరాట్ రుక్మిణి, సత్యభామ సహిత వేణుగోపాలస్వామికి పంచామృతాభిషేకాలు చేశారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో సత్తా



ప్రతిభ చాటిన పులమతి పాఠశాల విద్యార్థులు

లేపాక్షి: అనంతపురంలో ఈనెల 3, 4, 5 తేదీల్లో జరిగిన జూనియర్ రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో పులమతి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ప్రతిభ చాటినట్టు హెచ్ఎం సుబ్బారావు శుక్రవారం తెలిపారు. బాలుర విభాగంలో 7వ తరగతికి చెందిన ధనుష్ రెండవ స్థానంలో, బాలికల విభాగంలో వైష్ణవి, చైతన్య, మేఘన, హఫీజ్ తృతీయస్థానంలో నిలిచారన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

అగళి: మండలంలోని ఉల్లేకెర దేవరహల్లి పంచాయతీలో ఎమ్మెల్యే తిప్పేస్వామి ఆధ్వర్యంలో శనివారం ఉదయం 9 గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ నరేంద్రకుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు హాజరు కావాలన్నారు.

క్లుప్తంగా

సీఈఓ కుటుంబానికి ఆర్థిక సాయం



చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

సోమందేపల్లి: మండలంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సింగిల్‌విండో సొసైటీ సీఈఓ శ్రీనివాసులు కుటుంబానికి రూ.5.56 లక్షల చెక్కును ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ శుక్రవారం అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ వెంకటరత్నం, సింగిల్ విండో చైర్మన్ కొల్లప్ప, సీఈఓ జయరాం, వైఎస్సార్‌సీపీ నాయకులు నారాయణ, హాస్సేన్ వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆలదపల్లివాసికి డాక్టరేట్



అన్నపూర్ణ

అమరాపురం: మండలంలోని ఆలదపల్లి గ్రామానికి చెందిన భాగ్యమ్మ, నరసింహప్ప కూతురు అన్నపూర్ణ శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఈమె ఎస్కేయూలో ప్రొఫెసర్ పి.మహమ్మద్ అక్తర్ పర్యవేక్షణలో స్టాటిస్టిక్స్ విభాగంలో ఆప్టిమైజేషన్ ఆఫ్ ప్రాబబిలిటీ ఆఫ్ యాక్సెప్టెన్సీ బేస్డ్ ఆన్ ప్రిచెట్ అండ్ జనరలైజ్ రేలేహ డిస్ట్రిబ్యూషన్స్ అనే అంశంపై పరిశోధనలు చేసింది. ఆమెకు డాక్టరేట్ లభించడం మండలంలోని పలువురు ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, జెడ్పీటీసీ స్వారక్క, ఎంపీపీ ఈరన్న, వైస్ ఎంపీపీలు క్రిష్ణమూర్తి, లలితమ్మ అభినందించారు.

పంచలోహ విగ్రహం వితరణ



పంచలోహ విగ్రహం అందిస్తున్న మాజీ జెడ్పీటీసీ రేణుకాదేవి దంపతులు

గోరంట్ల: మండల కేంద్రంలో ఈడిగ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రేణుక యల్లమ్మ ఆలయానికి మాజీ జెడ్పీటీసీ రేణుకాదేవి, ఆమె భర్త ఈడిగ సంఘం గౌరవాధ్యక్షుడు శంకర నారాయణ పంచలోహ విగ్రహం అందించారు. కార్యక్రమంలో హైదరబాద్‌కు చెందిన సుధారాణి, పంపాపతిగౌడ , ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పేదల పాలిట దేవుడు జగనన్న



పింఛన్ నగదు అందిస్తున్న దృశ్యం

పరిగి: పేదలపాటిల దేవుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పింఛనుదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఇటీవల ప్రభుత్వం వైఎస్సార్ పింఛన్ కానుక పథకం ద్వారా మంజూరు చేసిన కొత్త పింఛన్ నగదును శుక్రవారం మండలంలోని శ్రీరంగరాజుపల్లిలో లబ్ధిదారులకు అందించారు. స్థానిక సర్పంచ్ మల్లక్క, వైస్ సర్పంచ్ మురళీమోహన్‌రెడ్డి, ఎస్సీ సెల్ పార్లమెంటరీ కార్యదర్శి కిరణ్ తదితరుల చేతుల మీదుగా 13 మందికి పింఛన్లు అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కృష్ణారెడ్డి, నాగప్ప, సెక్రటరీ నజ్మా, వెల్ఫేర్ అసిస్టెంట్ గోవర్ధన్, లబ్ధిదారులు, వలంటీర్లు పాల్గొన్నారు.

విశ్రాంత లైన్‌మెన్ మృతి



త్యాగరాజు మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

పరిగి: మండలంలోని కొడిగెనహళ్లి పంచాయతీ వార్డు మెంబర్, వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం మండల కన్వీనర్ పద్మక్క భర్త , విశ్రాంత లైన్‌మెన్ త్యాగరాజు శుక్రవారం అనారోగ్య కారణంతో మృతి చెందాడు. ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ శుక్రవారం కొడిగెనహళ్లికి వెళ్లారు. త్యాగరాజు మృతదేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

పాముకాటుతో పాడిఆవు మృతి

చిలమత్తూరు: పాముకాటుతో పాడిఆవు మృతి చెందిన సంఘటన మండలంలోని కమ్మయ్యగారిపల్లిలో శుక్రవారం చోటు చేసుకుంది. రైతు నాగిరెడ్డికి చెందిన ఆవు పొలంలో మేత మేస్తున్న సమయంలో పాము కాటుకు గురై మృతి చెందింది. రూ.70 వేలు నష్టం వాటిల్లిందని రైతు తెలిపాడు.

తక్కువ ధరకే రుచికరమైన అల్పాహారం



ఆహా క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త దీపిక

హిందూపురం: పుర ప్రజలకు తక్కువ ధరలకే రుచికరమైన అల్పాహారం అందించడానికి మున్సిపల్ మెప్మా సహకారంతో ఆహా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త టిఎన్.దీపిక అన్నారు. పట్టణంలోని డి.బికాలనీలో ఎస్‌హెచ్‌జీ స్వయం సహాయక సంఘాల సభ్యుల ఉపాధి కోసం మెప్మా ఆధ్వర్యంలో ఆహా క్యాంటీన్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మెప్మా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం సహకారం అందించడం జరుగుతోందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో డ్వాక్రా సంఘాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. గత టీడీపీ హయాంలో డ్వాక్రా సంఘాలు సభ్యులు అప్పుల ఊబిలో కురుకుపోయినట్లు గుర్తు చేశారు. జగనన్న అధికారంలోకి రాగానే డ్వాక్రా సంఘాలకు జీవం పోశారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, రెడ్డి, బెస్తా కార్పొరేషన్ డైరెక్టర్లు జనార్ధన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు శివ, మంజుల, నాగేంద్రబాబు, జయప్ప, కో–ఆప్షన్ సభ్యులు సువర్ణమ్మ, కాంతమ్మ, మన్సూర్, చాంద్‌బాషా, మల్లికాబాను, దాదు, రాంమూర్తి, రవీంద్రుడు, తిమ్మారెడ్డి, ఫారుక్, సుభాష్‌గాంధీ, మెప్మా సీఎంఎం హరినాథ్‌రెడ్డి, మెప్మా సీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి సిబ్బందికి మెమోల జారీ

మడకశిర: నియోజకవర్గంలో చేపట్టిన వివిధ ఉపాధి పనుల వివరాలను సక్రమంగా నమోదు చేయని సిబ్బందిపై సంబంధిత ఉన్నతాధికారులు చర్యలకు ఉపక్రమించారు. ఇందులో భాగంగా పలువురు ఏపీఓలు, ఈసీలు, టీఏలకు డ్వామా పీడీ రామాంజనేయులు శుక్రవారం మెమోలు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే.....డ్వామా పీడీ రెండు రోజుల క్రితం అమరాపురం, గుడిబండ, మడకశిర మండలాల్లో పర్యటించారు. ఈ పర్యటనలో ఆయన క్షేత్రస్థాయికి వెళ్లి ఉపాధి నిధులతో చేపట్టిన వివిధ పనులను పరిశీలించారు. పనులకు సంబంధించిన రికార్డులను కూడా చూశారు. పనుల వివరాలను సక్రమంగా నమోదు చేయలేదని ఈ పరిశీలనలో వెలుగులోకి వచ్చింది. ప్రధానంగా చెక్ మెజర్‌మెంట్ చేయకుండానే కొన్ని పనులకు బిల్లులు చెల్లించినట్లు వెలుగులోకి వచ్చింది. ఏపీఓలు, టీఏలు, ఈసీల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని ఆయన గుర్తించారు. గుడిబండ మండలం జంబులబండలో రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లను సరైన కొలతలతో చేయలేదని పరిశీలనలో బయటపడింది. గుడిబండ, మడకశిర మండలంలో చేసిన ఉపాధి పనులను సక్రమంగా నమోదు చేయలేదని బయటపడింది. ఈ లోపాలపై పీడీ సీరియస్ అయ్యారు.ఈ నేపథ్యంలో మడకశిర ఏపీఓ శ్రీకాంత్‌గౌడ్, గుడిబండ ఏపీఓ భార్గవి, మడకశిర, గుడిబండ మండలాల ఈసీలు,ఈ రెండు మండలాలకు చెందిన పలువురు టీఏలకు మెమోలు జారీ చేశారు. వారంలోగా పనుల వివరాలను సక్రమంగా నమోదు చేయాలని పీడీ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. పనుల వివరాలను సక్రమంగా నమోదు చేయకపోతే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ విషయమై ఏపీడీ జయసింహ మాట్లాడుతూ డ్వామా పీడీ మెమోలు జారీ చేసిన మాట వాస్తవమేనని తెలిపారు.

సంక్షిప్త సమాచారం

రూ.20వేల విరాళం

గోరంట్ల: శీనప్పల్లిలో దాతలు గ్రామస్తుల సహకారంతో నిర్మిస్తున్న వేంకటేశ్వరస్వామి ఆలయానికి ఎంపీటీసీ సభ్యురాలు సుకన్య భర్త విజయసింహారెడ్డి శుక్రవారం రూ. 20 వేలు విరాళం ప్రకటించారు.

కల్లు దుకాణదారులపై చర్యలు తీసుకోండి

పెనుకొండ: మండలంలోని నాగలూరు, బండపల్లి గ్రామాల్లో కల్తీ కల్లుతాగి నిరుపేదలు అస్వస్థతకు గురయ్యారని, ఇందుకు కారణమైన కల్లుదుకాణదారులపై చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏఓ రమణకు వినతిపత్రం అందించారు. నాయకులు రవూఫ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి రామాంజనేయులు, మాలమహానాడు కన్వీనర్ ఎంఎస్. మూర్తి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఈ–క్రాప్ బుకింగ్ పరిశీలన

మడకశిరరూరల్: హరేసముద్రం పంచాయతీలోని ఉపార్లపల్లిలో రైతు పంట పొలాల్లో నమోదు చేస్తున్న ఈ– క్రాప్ బుకింగ్ నమోదును ఏఓ తిమ్మప్ప పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పంటలు సాగు చేసిన రైతులు తప్పని సరిగా ఈ– క్రాప్ బుకింగ్ నమోదు చేయించుకోవాలన్నారు. ఈ–క్రాప్ బుకింగ్ నమోదు ప్రామాణికంగానే ప్రభుత్వం అమలు చేసిన వైఎస్సార్ ఉచిత పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ తదితర రాయితీ పథకాలు వర్తిస్తాయన్నారు. ఇప్పటికే మూడు వేల ఎకరాలకుపైగా ఈ–క్రాప్ బుకింగ్ నమోదు చేశామన్నారు. ఈ నెలలోపు ఈ–క్రాప్ బుకింగ్ పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టామన్నారు. బీడు భూముల్లో ప్రత్యామ్నాయ పంటల సాగుకు 80 శాతం రాయితీతో ఉలవలను పంపిణీ చేస్తున్నామన్నారు.

డీజిల్ మాఫియాపై చర్యలు తీసుకోండి

హిందూపురం టౌన్: జిల్లాలో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ డీజిల్ మాఫియాకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి తహసీల్దార్ హసీనా సుల్తానాకు వినతిపత్రం అందజేశారు. డీజిల్ మాఫియాకు వాణిజ్య, పౌరసరఫరాల అధికారులు, ఆర్టీసీ అధికారులతో పాటు తదితర శాఖల అధికారులు, డీజిల్ బంకుల యాజమాన్యాలు సహకరిస్తున్నారన్నారు. ఒక మాఫియాగా ఏర్పడి రూ.100 కోట్ల కుంభకోణం చేశారన్నారు. దాదాపు నాలుగు పెట్రోల్ బంకుల్లో నకిలీ బిల్లులు సమర్పించి పెద్ద మొత్తంలో స్కాం చేశారన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసులు, స్థానిక నాయకులు రాము, రాజప్ప, రమణ, అత్తర్ బాబా, మధు, గంగాధర్ పాల్గొన్నారు.

కిడ్నీ రోగికి పింఛన్ పంపిణీ

రొద్దం: మండలంలోని తురకలాపట్నంలో కిడ్నీ రోగి బీజీ వెంకటరామిరెడ్డికి మంజూరైన రూ.10 వేల కొత్త పింఛన్ శుక్రవారం పంపిణీ చేశారు. స్థానిక ఎంపీటీసీ దేవాంగం మాధవీ శ్రీనివాస్ చేతులు చేతుల మీదుగా పింఛన్ అందించారు. కలిపి సింగిల్ విండో చైర్మన్ కేపీ శ్రీనివాసులు, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు రాజారెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ మారుతీప్రసాద్ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఎదుగుదల



పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పెనుకొండ రూరల్: జాతీయ పౌష్టికాహార వారోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం శెట్టిపల్లిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సూపర్‌వైజర్ ఎర్రమ్మ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం బాలింతలు, గర్భిణులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది సుధారాణి, సుధ, రమాదేవి, చంద్రకళ, ఏఎన్ఎం పాల్గొన్నారు.

అగళి: మండలంలోని ఆలూడి అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పౌష్టికాహార మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ శివనంద మాట్లాడుతూ. గర్భిణులు, చిన్నారుల ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకుని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. గర్భిణులు క్రమం తప్పకుండా టీకాలు వేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం సుందరయ్య, ఎంఎల్‌హెచ్‌పీ నవీన, ఏఎన్ఎం బీక్షవతి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చిలమత్తూరు: పౌష్టికాహారం తీసుకోవడం ద్వారానే తల్లీబిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని సీడీపీఓ రెడ్డిరమణమ్మ అన్నారు. శుక్రవారం మండలంలోని దేమకేతేపల్లి అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లలితమ్మ, ఉపాధ్యాయుడు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే సీఎంపై విమర్శలు

• ఎమ్మెల్యే తిప్పేస్వామి



మంత్రి గుమ్మనూరు జయరామ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

మడకశిర: టీడీపీ అధినేత చంద్రబాబు ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యుడు తిప్పేస్వామి ఆరోపించారు. ఆయన శుక్రవారం సాక్షితో మాట్లాడుతూ చంద్రబాబు అనంతపురం జిల్లా రాయదుర్గం పర్యటనలో వైఎస్ జగన్ పుట్టుకపై అసభ్యంగా మాట్లాడడం దురదృష్టకరమన్నారు. వెంటనే చంద్రబాబు ఈ వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సివస్తుందని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో కూడా టీడీపీ గెలవదనే నిజాన్ని చంద్రబాబు తెలుసుకుని ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఐటీ నోటీసులపై చంద్రబాబు స్పందించకపోవడాన్ని చూస్తుంటే ఆయన తప్పును ఒప్పుకున్నట్లేనన్నారు.రూ.118 కోట్లు కొట్టేసిన ఘనుడు చంద్రబాబు అని తెలిపారు. ఈ కేసులో ఆయన జైలుకెళ్లడం ఖాయమన్నారు. ఆయనకు ఇవే చివరి ఎన్నికలన్నారు.

మంత్రితో ఎమ్మెల్యే భేటీ

జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గుమ్మనూరు జయరాంను శుక్రవారం పుట్టపర్తిలో ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యుడు తిప్పేస్వామి కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని సన్మానించి నియోజకవర్గంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. మడకశిర పోలీస్ సర్కిల్ పరిధిలోని పోలీస్‌స్టేషన్లలో సిబ్బంది కొరత అధికంగా ఉందని, వెంటనే పూర్తి స్థాయిలో పోలీస్ సిబ్బందిని నియమించాలని శుక్రవారం ఎస్పీ మాధవరెడ్డిని పుట్టపర్తిలో కలిసి కోరినట్లు ఎమ్మెల్యే తిప్పేస్వామి తెలిపారు. ముఖ్యంగా కానిస్టేబుళ్ల కొరత అధికంగా ఉందని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఇదిలా ఉండగా టీటీడీ బోర్డు సభ్యుడిగా నియమితులైన ఎమ్మెల్యే తిప్పేస్వామిని ఎస్పీ ఘనంగా సన్మానించారు.

చంద్రబాబువి దిగజారుడు రాజకీయాలు

• పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త టిఎన్.దీపిక



హిందూపురం: చంద్రబాబుకు మతి భ్రమించడంతో భయపడి ఏవేవో మాట్లాడుతున్నారని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త టిఎన్.దీపిక ఎద్దేవా చేశారు. శుక్రవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. వైఎస్ విజయమ్మపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. 75 ఏళ్ల వయస్సులో ఇలాంటి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. వెంటనే విజయమ్మకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చిన చంద్రబాబు హంద్రీనీవా కాలువ వద్ద సెల్ఫీ తీసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతులు, వ్యవసాయం గురించి చంద్రబాబు ఆలోచించలేదన్నారు. అయితే ప్రస్తుత సీఎం జగన్ వ్యవసాయాన్ని పండుగ చేస్తూ రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. అబద్దాల్లో తండ్రిని మించిన లోకేష్ యాత్ర చేయడం సిగ్గుచేటన్నారు. ప్రజలను మోసం చేయడం చంద్రబాబుకు అలవాటే అన్నారు. తండ్రీకొడుకులు ఎంత తిరిగినా ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. గత ఎన్నికల్లో టీడీపీ పని ముగిసిందని, 2024లో పూర్తిగా మునిగిపోతుందని జోస్యం చెప్పారు. తండ్రీకొడుకులు రాష్ట్రమంతా తిరిగినా టీడీపీకి ఒక్క సీటు కూడా దక్కే పరిస్థితి లేదన్నారు. ఐటీ నోటీసుల విషయంలో చంద్రబాబు దిక్కుతోచక విలవిల్లాడిపోతున్నారన్నారు. అమరావతిలో ఇళ్ల నిర్మాణం, హైకోర్టు నిర్మాణం పేరుతో రూ.118 కోట్ల అవినీతిపై ఎల్లో మీడియా మాట్లాడాలన్నారు. టీడీపీ గూండాలను రెచ్చగొడుతూ రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చాలని చూస్తున్నారని విమర్శించారు. త్వరలోనే రాష్ట్ర ప్రజలు చంద్రబాబు, లోకేష్‌లకు తగిన బుద్ధి చెప్తారన్నారు.

సరస్వతీ దేవి విగ్రహ ప్రతిష్ట



గోరంట్ల ఉన్నత పాఠశాలలో ప్రతిష్టించిన సరస్వతి విగ్రహం

గోరంట్ల: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వపు విద్యార్థులు రూ.3 లక్షలతో సరస్వతి విగ్రహం ఏర్పాటు చేసి, శుక్రవారం ప్రతిష్టించారు. బాలుర ఉన్నత పాఠశాలలో 1986–1987 పదో తరగతి విద్యార్థులు పాఠశాలలో విగ్రహం ఏర్పాటు చేయాలని దాదాపు రూ.3 లక్షలు సేకరించారు. అనంతరం పూర్వపు విద్యార్థులు నాటి గురువులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు అజంతుల్లా, విశ్వప్రసాద్, మురళి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనాథ్, వెంకటేశు, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటించాలి

పెనుకొండ: పాఠశాలల బస్సు డ్రైవర్లు జాగ్రత్తలు పాటిస్తేనే ప్రమాదాలు అరికట్టొచ్చని ఎస్ఐ రమేష్‌బాబు సూచించారు. శుక్రవారం పట్టణంలోని ప్రైవేట్ బస్సు డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ డ్రైవర్లు లైసెన్సు కలిగి ఉండాలని, బస్సులు నడిపేటప్పుడు ఫోన్లలో మాట్లాడరాదన్నారు. ఏదేని అనుకోని ప్రమాదం సంభవిస్తే వెంటనే చేపట్టాల్సిన చర్యలపై వివరించారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

గుడిబండ: మండలంలోని కొంకల్లు, ఇటికేపల్లి ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ శ్రీనివాస్‌నాయక్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది విద్యార్థులకు హెచ్‌బీ పరీక్షలు చేపట్టారు.

భవనాన్ని సంఘ కార్యకలాపాలకు కేటాయించాలి

రొళ్ల: స్థానిక తహసీల్దార్ కార్యాలయం పక్కన ఉన్న లక్ష్మీనరసింహస్వామి మండల సమాఖ్య పాత భవనాన్ని సంఘ సభ్యుల కార్యకలాపాలు జరుపుకోవడం కోసం కేటాయించాలని మహిళ సంఘాల సభ్యులు కోరారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని వివిధ మహిళ సంఘాల సభ్యులు తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని ఇన్‌చార్జ్ తహసీల్దార్ భాగ్యలక్ష్మికి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

చురుగ్గా సీసీ రోడ్డు పనులు

అమరాపురం: మండలంలోని కెంకెర, హోసహట్టి, హేమావతి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం పనులు చురుగ్గా సాగుతున్నాయి. మూడు గ్రామాల్లో రూ.30 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణం చేస్తున్నట్లు ఎంపీపీ ఈరన్న తెలిపారు. మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి సహకారంతో ముఖ్యమంత్రి అభివృద్ధి నిధుల నుంచి ఒక్కో గ్రామానికి రూ.10 లక్షలు వెచ్చించి రోడ్డు నిర్మాణం చేస్తున్నారు. ఈ రోడ్డు పనులను శుక్రవారం ఎంపీపీ ఈరన్న, ఎంపీటీసీ జయరాం పరిశీలించారు. గతంలో సీసీ రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్న కాలనీ వాసుల అభ్యర్థన మేరకు రోడ్డు నిర్మాణం చేస్తున్నట్లు వారు తెలిపారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి

రొళ్ల: బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంఈఓ–2 శ్రీధర్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఐసీడీఎస్, ఆర్డీటీ, 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుని బాల్య వివాహాల నిర్మూలనపై బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతు బాలికలు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. బాలికలకు యుక్త వయస్సు వచ్చిన తర్వాతనే వివాహాలు జరపాలన్నారు. తర్వాత గుడ్‌టచ్–బ్యాడ్‌టచ్ పై అవగాహన కల్పించారు. ఇంటి నుంచి పాఠశాలకు వచ్చేటప్పుడు ఆకతాయిల నుంచి వేధింపులు, ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్ వంటివి చేస్తే వెంటనే పోలీస్, ఐసీడీఎస్ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి వివరించారు. అనంతరం జెడ్పీహెచ్ఎస్‌లో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్ఎం స్నేహలత మార్గరేట్, ఏటీఎల్ ఓబుళప్ప, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు సన్నమ్మ, లీలావతి, హెడ్ కానిస్టేబుల్ రామలింగయ్య, అంగనవాడీ కార్యకర్తలు ఇందిరమ్మ, మంజుమ్మ, గౌరమ్మ, 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ టీం టీడర్ ఆదినారాయణ, ఆర్డీటీ సిబ్బంది, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా మండలస్థాయి క్రీడా పోటీలు



హై జంప్ చేస్తున్న విద్యార్థి

గుడిబండ: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండలస్థాయి క్రీడాపోటీలను ఎంఈఓ రవిచంద్రకుమార్ ప్రారంభించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు పీడీ సాయికృష్ణ తెలిపారు. కార్యక్రమంలో అజారుద్దీన్, కొండప్ప, విజయకుమారి, గౌరి, భవాని పాల్గొన్నారు.

సోమందేపల్లి: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని హెచ్ఎం ఖాదర్‌వలి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. లాంగ్ జంప్, షాట్‌పుట్ పోటీల్లో ప్రతిభ కనకబరిచిన షారూక్, దినేష్, మనోహర్, చందన, పుష్ప నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటారని పీడీ వన్నూరప్ప తెలిపారు.

లేపాక్షి: మహాత్మజ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి క్రీడాపోటీలు నిర్వహించారు. మండల కో–ఆర్డినేటర్, ఫిజికల్ డైరెక్టర్ బీఎస్ సురేష్ పోటీలను పర్యవేక్షించారు. ప్రిన్సిపాల్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ సుందరరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు శివకుమార్, ఆదినారాయణ, సంపత్, రవికుమార్, శివ, వాణి పాల్గొన్నారు.